# వైజ్ఞానిక భౌతికవాదం

## గతితార్కిక భౌతికవాదం

రాహుల్ సాంకృత్యాయన్

అనువాదం

ఆలూరి భుజంగరావు

కవిని ఆలూరి

**VAIGNANIKA BHOWTIKAVADAM** - *Aluri Bhujanga rao*
- *Kavini Aluri*

ప్రచురణ నెం. : 2015/05

ప్రతులు : 1000

ప్రథమ ముద్రణ : జనవరి, 2015

**వెల : ₹ . 125/-**

© ప్రచురణకర్తలు

ప్రతులకు : **నవచేతన పబ్లిషింగ్ హౌస్**
గిరిప్రసాద్ భవన్, జి.యస్.ఐ పోస్టు, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్ - 500 068.
ఫోన్: 29884454/53.
E-mail: navachethanaph@gmail.com

**నవచేతన బుక్ హౌస్**
అబిడ్స్ & సుల్తాన్‌బజార్, యూసఫ్‌గూడ, కూకట్‌పల్లి,
బండ్లగూడ - హైదరాబాద్, హన్మకొండ, కరీంనగర్,
నల్లగొండ, ఖమ్మం.

**హెచ్చరిక :** ఈ పుస్తకంలో ఏ భాగాన్ని కూడా పూర్తిగా గానీ, కొంత గానీ కాపీరైట్ హోల్డరు & ప్రచురణకర్తల నుండి ముందుగా రాతమూలకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం. **- ప్రచురణకర్తలు.**

ముద్రణ: **నవచేతన విజ్ఞాన సమితి ముద్రణాలయం,** హైదరాబాద్- 68.

# విషయసూచిక


**మొదటి అధ్యాయం** *13–54*

(క) 1. కార్యకారణ నియమం
2. నియతివాదం
3. సైన్సు నియమం
4. మానవుడి స్వాతంత్ర్యం
5. తర్కజనిత హేతువాదం కాదు– పదార్థ జనిత హేతువాదం కావాలి
6. ప్రాయికత (ఉజ్జాయింపు)

(ఖ) 1. సత్యం – అసత్యం
2. నిజమైన జ్ఞానం
3. ప్రయోగం – సిద్ధాంతం

**రెండవ అధ్యాయం** *55–108*

మూఢవిశ్వాసాలు
(క) మతం – మతతత్వం
మతాల సారాంశం
తూర్పు పశ్చిమ దేశాల ధార్మిక ప్రతిస్పందనలు
జీవం అజరం – అమరం
(ఖ) ఆచార వ్యవహారాలు
(గ) దృష్టి పరివర్తన

**మూడవ అధ్యాయం** *109–176*

(క) భౌతిక తత్వము – ద్వంద్వవాదము
(ఖ) భౌతికవాదం
(గ) ద్వంద్వవాదము
(ఘ) ద్వంద్వవాద (వైజ్ఞానిక) భౌతికవాదం(గతితర్కం)
(చ) పరివర్తనా ఘటనలు
1. విరుద్ధ అంశాల కలయిక
2. గుణాత్మక పరివర్తన
3. ప్రతిషేధ ప్రతిషేధం

***అనుబంధాలు:*** 177–179

*మొదటి అధ్యాయం*

# (క) 1. కార్యకారణ నియమం

వైజ్ఞానిక భౌతికవాదాన్ని దర్శనం అనడానికి లేదు. ఇది దర్శనం కాదు. ఐతే దీన్ని సైన్సు (ప్రయోగ శాస్త్రం) అనవచ్చును. దీనికున్న శక్తీ, కాక ప్రభావం, ప్రయోగం వల్ల లభించినవే. ఇది ప్రయోగాన్ని మార్గదర్శకంగా పెట్టుకు ముందుకు సాగుతుంది. కనుకనే సైన్సు యొక్క అధినాయకత్వాన్ని శిరసావహిస్తూంది (గతితార్కిక) భౌతిక వాదం!

ఐతే ప్రస్తుతం ప్రచారంలో వున్న దర్శనాల్తోనూ, దార్శనికుల్తోనూ తలపడవల్సి వచ్చినపుడు వైజ్ఞానిక భౌతికవాదాన్నీ – దర్శనం అంటాం! దీన్ని దర్శనం అనేప్పుడు మా అభిప్రాయం – నేడు ప్రచారంలో వున్న దర్శనాలన్నింటినీ తలదన్నిన, అమోఘమైన దర్శనం ఇది – అని.

కాగా వైజ్ఞానిక భౌతికవాదం ప్రస్తుతం ప్రచారంలో వున్న తర్కశాస్త్రాల కోవకు చెందిందీ కాదు. ఎందుకంటే ఇది కేవలం మేధో కసరత్తును బొత్తిగా అంగీకరించదు. భౌతిక జగత్తులో లభించిన ప్రయోగ ఫలితాలను మాత్రమే ఏకైక ప్రమాణాలుగా అంగీకరిస్తుంది. అలాంటి ప్రమాణాల్నే సర్వశ్రేష్టమైన సత్యాలుగా స్వీకరిస్తూంది. ఐనప్పటికీ తర్క శాస్త్రాల్తో తలపడవల్సి వచ్చినప్పుడూ, తర్క శాస్త్రాల్ని ఖండించవల్సి వచ్చినప్పుడూ తానూ తార్కిక భాషనే ప్రయోగిస్తూంది. ఉత్తిగా ప్రయోగించడం మాత్రమే కాదు, తర్క శాస్త్రాలకు 'బాబు' అనదగిన ప్రయోగ సమ్మత తర్కాన్ని ప్రవేశపెడుతూంది – అలాంటి భాషనే ఉపయోగిస్తుంది.

పైన చెప్పినలాంటి పరిస్థితిలో "కార్యకారణ నియమం' గురించి వైజ్ఞానిక భౌతిక వాదం ఏమంటుందో, ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి వుందో, తెల్సుకోవడం ముఖ్యం.

వ్యాఖ్య – 'కార్యకారణ నియమం అంటే ఏమిటి?' అన్న ప్రశ్నకు సమాధానం చెప్పుకోవడానికి ముందు అసలు 'కారణం' అంటే ఏమిటి? అన్న ప్రశ్నకు వివరణ చెప్పుకుందాం. కారణానికి గల కొన్ని ముఖ్య లక్షణాల్ని తెల్సుకుందాం. మనం ముందుగా ఒక విషయాన్ని స్పష్టంగా అవగాహన చేసుకోవాలి, అదేమిటంటే ప్రకృతిలో దివ్యత్వానికి

గానీ, పరమ తత్వానికిగానీ బొత్తిగా స్థానం లేదు. అలాంటి దివ్యత్వాన్ని, పరమ తత్వాల్ని ప్రకృతి అసలు అంగీకరించదు. నిజానికి దార్శనికులూ, తార్కికులూ దేన్నయితే పరమ తత్వమనీ కాక పరమార్థ తత్వమనీ అంటున్నారో అలాంటి 'పరమ కాక పరమార్థ' శబ్దాలకు ప్రకృతి నిఘంటువులో స్థానమే లేదు. దివిటీ వేసి వెతికినా పై శబ్దాలు ప్రకృతి నిఘంటువులో కనుపించవు. ప్రయోగం అనే సాధనాన్ని చేత పుచ్చుకుని సాపేక్షతా వాదం (థీరీ ఆఫ్ రిలేటివిటీ) దగ్గరకు చేరుకున్నాడు ఐనస్టీన్! పాఠకులు ఐనస్టీన్ గురించి అతడి పరిశోధన గురించి చదివో, వినో వుంటారు గనుక నేనిప్పుడు ఐనస్టీన్ గురించీ, అతడి పరిశోధనల గురించీ ప్రత్యేకంగా రాయబోవడం లేదు. కాగా, సాపేక్షతావాదాన్ని ఐన్‌స్టీన్‌ను చదివో, వినో వున్న పాఠకులకు నా మాటలు స్పష్టంగానే అర్థమవుతాయనీ, నా మాటల్లో ఆధ్యాత్మికతనూ, మార్మికతనూ వెతకరనీ అనుకుంటున్నాను.

సరే, ఇంతా చేసి అసలు కారణం అంటే ఏమిటో మనం చెప్పుకోనేలేదింత వరకూ – కారణం అంటే ఏమిటి? అన్న ప్రశ్న ప్రశ్నగానే వుండిపోయింది, సమాధానం లేదు! ఇక్కడ మరొక విషయమూ మనవి చేసుకోవడం ఔసరం అనిపిస్తోంది. కారణం ఎక్కడయితే వుంటుందో అక్కడ పరివర్తన జరగడం తప్పనిసరి. కారణం పరివర్తన రెండూ కవల పిల్లలు! కాగా అలా నేను చెప్పినప్పుడు నేను దేశ కాలాల్ని గణనలోకి తీసుకున్నట్టు అనిపించదు మీకు. మీరు వెంటనే ప్రశ్నిస్తారు 'దేశ కాలాలకు మీ దృష్టిలో అస్తిత్వమే లేదా? మీరు వేదాంతులయ్యారా?' అని.

పైనుదహరించిన రెండు శంకలూ కేవలం నిరాధారమైనవి. నేను దేశకాలాల్ని నిరాకరించడం లేదు, వేదాంతినీ కావడం లేదు. ఎటొచ్చీ దార్శనికులు చెప్పే దివ్యదశ కాలాల్ని అంగీకరించను – అంతే! నిజానికి దేశకాలాలూ భౌతిక పదార్థ జన్యాలే! భౌతిక పదార్థాన్ని మినహాయించితే ఇంక దేశ కాలాలు వుండవ్. అలాంటి (భౌతిక పదార్థంతో సంబంధం లేని) దేశ కాలాలు కేవలం దార్శనికుల బుర్రల్లో మాత్రమే వుంటాయి. లెక్కింపు (1,2,3) అలా క్రమబద్ధంగా లెక్కల పుస్తకాల్లో వున్నట్టు ప్రకృతిలో వుండదు. అలాగే ద్వంద్వాత్మకమైన ప్రకృతికి దూరంగా దేశ కాలాలు ఎక్కడో వుంటాయనుకోవడం కేవలం అజ్ఞానం! కారణం క్రియను జరుపుతుంది. క్రియ లేకుండా ఏ పరివర్తనా జరగదు. ఐతే దార్శనికులు చెప్పే దేశ కాలాలూ, ఆకాశం, ఆత్మ – దేవుణ్ణి కలుపుతారా? ఊ కలపండి

---

'దర్శనం కేవలం వూహలకూ, తర్కానికీ సంబంధించింది. ఈ ఊహల భవనం నాలుగు కాలాలపాటు నిలవనూవచ్చు. అలాకాక తక్షణం కుప్పకూలనూ వచ్చును! కాగా వైజ్ఞానిక భౌతికవాదం అలాంటిది కాదు ఇక్కడ ఈ వ్యత్యాసాన్ని బోధపర్చడమే రాహుల్‌జీ అభిప్రాయం. – ఆ॥ భు॥

# 4. మానవుడి స్వాతంత్ర్యం

కార్యకారణ నియమవాదానికీ, భాగ్యవాదానికీ, కాక ఈశ్వరవాదానికీ ఎలాంటి సంబంధమూ లేదని లోగడే చెప్పుకున్నాం. ఈశ్వరవాదులు కొందరు తమ్ముతాము భగవంతుడి పాదారవిందాల మీద సమర్పించుకోవడం ఈశ్వరుడి చేతిలో కీలుబొమ్మలుగా – భగవాన్ దాసులుగా తమ్ముతాము సమర్పించుకోవడం) నిందనీయమైన విషయంగా భావించడం లేదు సరికదా గర్వింపదగిన విషయంగా భావిస్తూన్నారు (చలంలాగా). ఇలాంటివారు ప్రపంచంలోని దుఃఖాన్ని, దైన్యాన్ని గురించి చెప్పేప్పుడు ఇదంతా వాడి 'లీల' అని ప్రజల్ని మభ్యపెట్టడానికీ, మోసగించడానికీ ప్రయత్నిస్తారు తెల్సిగానీ, తెలియకగానీ.

భగవంతుడి 'లీల' గురించి పెద్ద పెట్టున వాపోయేవారు, తమ అధీనంలోని వారిపట్ల తామూ ఆ దేవుడి లాగానే బాధ్యతారహితంగా వ్యవహరించాలనీ, ప్రవర్తించాలనీ ఎంతగా ఉవ్విళ్ళూరుతారో చెప్పలేను. ముఖ్యంగా రాజులూ, మహారాజులూ, జమీందార్లూ, భూస్వాములూ, అచ్చం దేవుడిలాంటి నియంతలగానే వ్యవహరిస్తారు. (మనలోమాట – అసలు దేవుణ్ణి సృష్టించింది వీళ్ళే). ఐతే, ఇక్కడో చిన్న తిరకాసుంది ఈశ్వర వాదులందరూ మరీ అంతమూర్ఖులు కారు. కొందరు స్వబుద్ధిని వుపయోగించేవారూ వుంటారు. అలాంటి వారు – "దేవుడి అధికారాలు దేవుడికి వుంటాయి. మానవుడి అధికారాలు మానవుడికి వుంటాయి. కనుక దేవుణ్ణి మరీ అంత నిరంకుశుడు, నియంత అనుకోడానికి లేదు." అంటారు. ఇలా అనేవారు తమ బుర్రల్లో దేవుడికీ, జీవుడికీ – వేరువేరుగా తగినంత స్థలాన్ని కేటాయించుకుంటారు. వీళ్ళంటారు –"దేవుడు అన్నింటికీ ప్రథమ కారణుడు, ఐతే, జీవుడికి కర్మ స్వాతంత్రం వుంటుంది" అని.

ఇలాంటివారు, ఈశ్వరుణ్ణీ, జీవుణ్ణీ కలగలపి మన్ని గంద్రగోళపర్చరు, వాళ్ళు గంద్రగోళపడరు. వీళ్ళు తమ బుర్రల్లో ఈశ్వరుడికో అరనూ, జీవుడికో అరనూ కేటాయించేస్తారు – బాగా దూరదూరంగా. కనుకనే, దేవుడు ప్రథమ కారణుడు (సృష్టికర్త) అంటూనే, జీవుడికి కర్మ స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం వుందంటారు వీళ్ళు. స్థూలంగా చూసినప్పుడు వీళ్ళు భగవంతుడి నిరంకుశత్వానికీ, నియంతృత్వానికీ ఎంతోకొంత గండికొట్టారనిపిస్తోంది. ఐతే ఇలాంటి ధార్మికులు చెప్పే మాటలకు అర్థాలు వేరుగా వుంటాయి. ఏనుగుకు నమలడానికి వేరుగానూ, బైటకు ప్రదర్శించడానికి వేరుగానూ దంతాలుంటాయంటారు. అలాగే పై చెప్పినలాంటి ధార్మికుల మాటలకు బాహ్యార్థాలూ, అంతర్థాలూ వేరు వేరుగా వుంటాయి.

మానవుడికి భావ స్వాతంత్ర్యం వుందన్నారు, బాగుంది, మంచిదేకదా. ఐతే, ఆ స్వాతంత్ర్యానికి అదృశ్యమైన ఎల్లల్ని నిర్ణయించారు. భగవంతుడి అధికారాన్ని ప్రశ్నించే స్థితికి మానవుడి భావ స్వాతంత్ర్యం వృద్ధి కావడానికి ససేమిరా వీల్లేదన్నారు. 'అత్త అనుమతించిన వరకే కోడలి అధికారం' అన్నట్టు, దేవుడి అధికారాన్ని ప్రశ్నించనంతవరకే మానవుడి భావ స్వాతంత్ర్యాన్ని కాక, కర్మ స్వాతంత్ర్యాన్ని అంగీకరిస్తామన్నారు. ఒకప్పుడు మానవుడు, దేవుడి అధికారాన్ని ప్రశ్నించే స్థితికి ఎదిగాడనుకుందాం, అలా ఎదిరించిన వ్యక్తి భావ స్వాతంత్రానికి ఈ 'ధర్మప్రబుద్ధులు' ఎలాంటి దుర్గతిని కల్పిస్తారో, వేరుగా చెప్పనవసరం లేదనుకుంటాను. ఇలాగ భావ స్వాతంత్ర్యాన్ని గురించి, కర్మ స్వాతంత్ర్యాన్ని గురించి గొప్పగా చెప్పేవాళ్ళ బుగ్గ గిల్లి జోలపాడే రకం. ప్రకృతిలోని, మానవ సమాజంలోని హింసనీ, దుఃఖాన్ని, అన్యాయాన్ని చూసి దేవుడు క్రూరుడు, నిర్దయుడు అన్న నిర్ణయానికి మనం ఎక్కడ వస్తామోనన్న భయంతో వీళ్ళు మానవుడికి భావ స్వాతంత్ర్యం, కర్మ స్వాతంత్ర్యం వుందని వాపోతూన్నారు. కాకపోయినా, దేవుడనే వాణ్ణొకణ్ణితెచ్చి నెత్తిన కూచోబెట్టాక ఇంక మానవుడికి భావ (కర్మ), స్వాతంత్ర్యాలున్నాయనడం ఏంటి? ఎద్దుపుండు కాకిముద్దా? కాక పసిరిక గుర్రానికి మిత్రం అవుతుందా? దుప్పటేమో చిన్నది తలకు లాగితే కాళ్ళకు వుండదు, కాళ్ళకు కప్పితే తలకు రాదు. జీవుడికి (మానవుడికి) భావ స్వాతంత్ర్యం (కాక కర్మ స్వాతంత్ర్యం) వుందనుకుంటే ఆ మేరకు ఈశ్వరుడి యొక్క అపారశక్తికి బొక్కపడుతుంది. అలాకాక ఈశ్వరుడు సర్వశక్తివంతుడు అనుకుంటే, ఇంక మానవుడు అతడి చేతిలో కీలుబొమ్మ అవుతాడు. ఈశ్వరుడు ఏ మాత్రం సర్వశక్తిమంతుడో, ఏ మాత్రం సర్వజ్ఞుడో అరిస్టాటిల్ చెప్పకనే చెప్పాడు. ఐతే అరిస్టాటిల్ రెండు పడవల మీద కాళ్ళు వేశాడు దేవుడి పక్షమూ, మానవుడి పక్షమూ–ఇద్దరి పక్షమూ వహిద్దామనుకున్నాడు. రెండు పడవల మీద కాళ్ళు వేసే వ్యక్తి దుర్గతిని వూహించలేకపోయాడు అరిస్టాటిల్.

దేవుడు సర్వజ్ఞుడని అరిస్టాటిలూ అంగీకరిస్తాడు. ఐతే, అతడి సర్వజ్ఞతకి కొన్ని హద్దుల్ని చెప్పాడు. దేవుడికి సామాన్యమేగాని విశేషం తెలియదనేశాడు. అంటే జాతి తెల్సు, వ్యక్తి తెలియదన్నాడు. ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే దేవుడికి మానవజాతి, తెల్సు, కానీ గాంధీ, అతడి సంతానం తెలియదు. అలాగే, దేవుడికి గోజాతి తెల్సు, కానీ, కొత్తగా గోభక్తుడైన శ్రీరామశర్మగారు విశాలభారత్ పత్రికలో రోజూ రాస్తూంటారే – ఆ గోవుల్ని గురించి తెలియదన్నమాట. శ్రీరామశర్మగారి పట్ల నా హృదయంలో బోలెడు సానుభూతి ఉంది. కానీ, ఏం చేయను? దేవుడు మరీ నిర్దయుడయ్యాడు – శర్మగారి పట్లా, వారి 'విశాల భారత్'లో రోజూ ప్రచురింపబడే గోవుల పట్లా.

# 2. నిజమైన జ్ఞానం

మానవుడు నిజమైన జ్ఞానాన్ని పొందడం సంభవమేనని గతి తార్కిక భౌతిక వాదం అంటుంది. అలాంటి జ్ఞానాన్ని పొందగలడం మానవుడి చేతుల్లోనే వుందనీ అంటుంది గతితార్కిక భౌతికవాదం. ఇంతకీ నిజమైన జ్ఞానం అంటే ఏమిటి? అది ఎలా వుంటుంది? భౌతిక పదార్థ జన్యమయిందీ, భౌతిక పదార్థాన్ని ఆశ్రయించుకుని వున్నది మాత్రమే నిజమైన జ్ఞానం. అలాంటి నిజమైన నిఖార్సయిన జ్ఞానం, మానవుడి వూహల మీదా, కల్పనలమీదా ఆధారపడదు. సచేతనం, సజీవం, వాస్తవికం ఐన మానవుడూ అతడి మస్తిష్కం బాహ్య భౌతిక పదార్థం, ఈ రెండింటికీ ఒకదానికీ మరోదానికీ మధ్యన జరిగే క్రియా, ప్రతిక్రియలనే జ్ఞానం అంటాం. భౌతిక పదార్థ అస్తిత్వాన్నే అంగీకరించనప్పుడు ఇంక భౌతిక పదార్థంతో మానవుడికి వున్న అవినాభావ సంబంధాన్ని క్రియా ప్రక్రియల్ని అసలే అంగీకరించలేంకదా? భౌతిక పదార్థాన్నే తిరస్కరించినప్పుడు ఇంక భౌతిక జ్ఞానాన్ని అంగీకరించడమన్న ప్రశ్నే వుదయించదుగదా? భౌతిక పదార్థ సంబంధ రహిత జ్ఞానం అవాస్తవికమయింది. నిజానికి అది జ్ఞానం కాదు, అజ్ఞానం.

ఐతే, పై చెప్పినలాంటి పరిభాషను విని దార్శనికులు నెత్తిబాదుకుంటారు – "భౌతిక పదార్థ జన్యమైన జ్ఞానం అపూర్ణమైంది. మరి అలాంటి అపూర్ణమైందాన్ని ప్రామాణికం అనలేముకదా? పరిపూర్ణమైందాన్ని మాత్రమే ప్రామాణికం అనగలం" అని గగ్గోలు పెడతారు.

దార్శనికుల యొక్క పై గగ్గోలుకు గతితార్కిక భౌతికవాదం దృష్ట్యా ఇవ్వగల సమాధానం –

"అయ్యా, దార్శనికులూ! మీరు చెప్తూండిన పరిపూర్ణ జ్ఞానంగానీ కాక మీ పరిభాషలో పరమార్థ (దివ్య) జ్ఞానం అంటూన్నారే ఆ జ్ఞానం అనీ ఎక్కడా వున్నట్టు దాఖలాల్లేవండి. అలాంటి దివ్యజ్ఞానం మానవుడి బుద్ధికిగానీ, ఇంద్రియాలకు గానీ అందదనీ, దాన్ని మానవ బుద్ధి, ఇంద్రియాలూ పొందజాలవనీ తమరే అంటున్నారు గదా? అయ్యా, తమరు చెప్తూండిన లాంటి అద్వితీయ జ్ఞానం ఎక్కడాలేదండీ. అలాంటిది వున్నదని తమరు కేవలం అనుకుంటూన్నారు. విశ్వసిస్తూన్నారు అంతే! కేవలం పదార్థ జన్యమైంది మాత్రమే నిజమైన జ్ఞానం. అన్ని సత్యాలూ, జ్ఞానాలూ, సాపేక్షికమైనవే. సైన్సు కానీయండీ, మానవ జ్ఞానం కానీయండీ నిరంతరం పరివర్తన చెందుతూన్నాయి. ఇంకా అలాంటప్పుడు తమరు చెప్తూండిన లాంటి దివ్య జ్ఞానంగానీ, పరమార్థ జ్ఞానంగానీ అసలు వుండడానికే వీలు లేదండీ"

దార్శనికులు చెప్తూండిన అలాంటి పరమార్థ జ్ఞానం కంటే అసలు జ్ఞానం అనేది లేకుండా వుండమే మంచిదేమో. (జ్ఞానం–సత్యం, ఈ రెండు శబ్దాలనూ సమానార్థకాలుగా వాడడం జరిగింది)

సందేహవాదం, నిరాకారవాదం, శూన్యవాదం ఈ వాదాలన్నీ పై చెప్పిన పరిపూర్ణ, దివ్య సత్యాన్ని బలపరుస్తాయి. వీటిలో కొన్ని పరిపూర్ణ సత్యం (జ్ఞానం) ఉన్న ఊబిలో ఎంతగా కూరుకుపోయాయంటే జ్ఞానం (సత్యం) అనేది అసలు పదార్థమే కాదు!' అనేంతగా కూరుకుపోయాయి ఆ వూబిలో.

పై వాదాలు ఏవీకూడా ఎన్నటికీ సత్యాన్ని పొందలేవు అంటే తెల్సుకోలేవు. మరోరకంగా చెప్పాలంటే చేతికి దొరికిన వజ్రాన్ని (భౌతిక పదార్థాన్ని – ప్రకృతిని) పరీక్షించే శక్తి వాటికి లేదు ఒక్క గతితార్కిక భౌతికవాదం మాత్రమే సాపేక్షంలో పరిపూర్ణాన్ని, పరిపూర్ణంలో సాపేక్షాన్ని మనమెలా దర్శింపగలమో చెప్తూంది.

ఇదే విషయమై లెనిన్ ఇలా అంటూన్నాడు –

“తమరిలా అంటారు – సాపేక్ష సత్యాన్ని గురించి, పరమార్థ సత్యాన్ని గురించి మీరు చెప్తూండిన విభజన స్పష్టంగా లేదు – అంటారు తమరు. నేను చెప్పింది స్పష్టంగా లేకపోయినప్పటికీ ఒకటి మాత్రం నిజం. అదేమిటంటే, సైన్సును కృతకమైన, మృతకమైన, పక్షపాతరోగిలా స్పర్శాజ్ఞానాన్నీ గోల్పోయిన మతవాదంగా మార్చకుండా కాపాడుతుంది నా విభజన. కాగా, నేను చెప్పిన విభజన తాలూకు హద్దు, తమరు అనుకున్నదానికంటే చాలాస్పష్టంగా ఉంది. ఎంత స్పష్టంగా వుందంటే నిజమైన జ్ఞానం మీద శ్రద్ధావాదం, అజ్ఞేయవాదం – ఈ వాదాల తాలూకు ప్రభావం, సైన్సు ముసుకు కప్పుకుని, నిజమైన జ్ఞానం మీదపడకుండా నిరోధించగలిగినంత స్పష్టంగా వుంది నా విభజన. “హ్యూమ్, కాంట శంకరాచార్యుణ్ణీ, వివేకానందుణ్ణీ, రామతీర్థను కూడా కలుపుకోండి. వీళ్ళ శిష్య ప్రశిష్యులు చెప్తూండిన దార్శనిక విజ్ఞానవాదపు (భావవాదం) రొంపిలో కూరుకుపోకుండా నిజమైన సత్యాన్ని కాపాడుతుంది. ఈ విషయాన్ని తమరు గమనించలేరు ఎందుకంటే? తమరు కావాలని కళ్ళు మూసుకుంటున్నారు. కావాలని కళ్ళు మూసుకు నడిచేవాళ్ళను రొంపిలో పడకుండా, గుంతలో పడకుండా కాపాడ్డం ఎవడి వశం?

నేను చెప్తూండిన విభజన తాలూకు స్పష్టమైన రేఖ – 'గతితార్కిక భౌతిక వాదం!' 'సాపేక్షతావాదం!'

ఎంగిల్స్ ఇలా అంటూన్నాడు –

## ఇకపోతే సామూహిక ప్రార్థన

ఈ సామూహిక ప్రార్థన ఇతగాడి మహామహా గొప్ప 'ప్రయోగం' (కాక సిద్ధాంతం) అనడంలో ఎవడికీ ఈషన్మాత్రం సంశయం వుండనవుసరం లేదు. వందలకొలదీ భక్తులు తన్మయులై 'రఘుపతి రాఘవ రాజారాం పతిహిత పావన సీతారాం.' అని గాద్గదికమైన స్వరంతో పాడుతూ భజన చేస్తుంటే, ఏ చాటింపుల్తో, ప్రకటనల్తో పనిలేకుండానే లక్షలాది మంది శ్రోతలు ప్రోగుపడి పోతారు ఇంక బిర్లామందిరం క్రిక్కిరిసి పోతూంది. బిర్లా మందిరం క్రిక్కిరిసేట్టు చేయగల 'సామూహిక ప్రార్థన' గొప్ప ప్రయోగం కాదని ఎవడనగల్డు. ఎవడైనా కొంటి కోణంగి అలా అన్నాడే అనుకోండి అతడి రెండు కండ్లూ పేలిపోవడం ఖాయం.

అదలా వుంచితే ఇతగాడి చర్ఖా సిద్ధాంతాన్ని గురించి, ప్రయోగాన్ని గురించి ఎంత పొగిడినా తక్కువే. 'చర్ఖా సిద్ధాంతం అద్భుతమైంది. 'అది అద్భుతంగా పనిచేస్తూంది' అనడానికి ఎవరేగానీ ఎంతమాత్రమూ సంశయించనవుసరం లేదు. ఒకవేళ చర్ఖా సిద్ధాంత ప్రయోగాల పట్ల మీకేమైనా అనుమానాలుంటే సేట్ పకోడీ మల్లునూ, సేట్ చకోడీ మల్లునూ, అడిగి చూడండి మీకే తెలుస్తూంది దాని మహిమ.

ఈ చర్ఖా సిద్ధాంతం ప్రకారమే మనం విదేశీ వస్త్రాల్ని, వస్తువుల్నీ బహిష్కరించాం. అలా చేయడం వల్ల 'ఒకే సంవత్సరంలో స్వాతంత్ర్యం వూడి పడుతూంది' అన్న భీషణ ప్రకటన ఒట్టిడొల్లే ఐనా స్వదేశీ మిల్లులు మాత్రం మూడు పూవులూ ఆరు కాయలుగా విప్పారాయి. గాంధీ చేసిన ఈ సాయానికి స్వదేశీ మిల్లుల యజమానులు ఏదోరకంగా కృతజ్ఞతలు తెల్పుకోవాలనుకున్నారు. అందుకుగాను సేట్లూ, మహాసేట్లూ తాము స్వయంగా వడికిన నూలును ఖాదీ యజ్ఞానికిగాను కానుకగా పంపించారు. అలా తమ కృతజ్ఞతను ప్రకటించుకున్నారు! ఇతగాణ్ణి ఒక్క దెబ్బన 'మహాత్మాగాంధీ'ని చేసేశారు.

అనడానికి ఇతగాణ్ణి 'మహాత్మాగాంధీ' అంటారే గానీ నిజానికి అంతటి 'విశాల హృదయం' గాంధీకెక్కడిది? కాశీ, హృషీకేశం లాంటి పవిత్ర తీర్థాల్లోని మహాత్ముల చరణధూళిని నెత్తిని చల్లుకుని వుంటే ఇతగాడి హృదయంలో సంకుచితత్వం నశించి, విశాలత్వం ఏర్పడి వుండేది. ఇతడలాంటి పని చేయలేదుగాక చేయలేదు.

ఇంతకూ మనం చెప్పుకుంటూన్నది చర్ఖా గురించి కదా? అబ్బే .... అంగుళం ముందుక్కదల్లేదు. 1922 ఎక్కడుందో అక్కడే వుంది. ఎక్కడ వేసిన గొంగళి లాగా.

గాంధీ సత్యాన్నీ, ప్రార్థననూ, చరఖానీ చివరకు బెల్లాన్ని కూడా (చెరకు నుండి తీసిన బెల్లాన్ని సుమండి) ప్రయోగానికి పెట్టాడు. ఖాదీ యజ్ఞంలాగా బెల్లం యజ్ఞాన్నీ జరిపిద్దామని మహా ఇదయిపోయాడు గాంధీ! కానీ ఏం చేద్దాం? అతడి శిష్యులు బెల్లం

యజ్ఞాన్ని జరగనిస్తే కదా? ఈ సందర్భంగా కబీర్‌దాసు విలాపం ఒకటి జ్ఞాపకం వస్తోంది. పాపం కబీరు దాసు –

'బూఢా వంశీ కబీర్‌కా – ఉపజే పూత్ కమాల్!'

అని వాపోయాడు–

అంటే అర్థం కమాల్ పుట్టి కబీరు వంశాన్ని నట్టేట ముంచాడని! గాంధీ శిష్యులూ అలాగే చేశారు. ఇతడి అభిమతాన్ని ఒక్కదాన్నీ నెరవేరనీయలేదు శిష్యులు! ఉదాహరణకు – గాంధీ శిష్యులే బట్టల మిల్లులు పెట్టి, ఖాదీ కంటే కారుచౌకగా వస్త్రాల్ని ప్రజలకు అందించి గాంధీ వెన్నెముక విరిచేశారు! బెల్లం యజ్ఞం పట్ల మరికూడా దారుణం చేశారు ఇతడి శిష్యులు! బిర్లా, డెల్మియా, సారాభాయ్ బజాజ్ – వీరు పంచదార మిల్లులు పెట్టి బెల్లం నడ్డినీ విరిచేశారు. దీన్నే తెలుగులో గురువుకు పంగనామాలు పెట్టడం అంటారు! మరి, గాంధీ కంటె అతడి శిష్యులు నాలుగు ఆకులు ఎక్కువ చదివారు కదా!

గాంధీ ప్రయోగాలు ఇంకా చాలానే వున్నాయి. వాటి గురించీ టూకీగానైనా చెప్పుకుందాం! బ్రహ్మచర్యం,మేకపాలు, మట్టి చికిత్సా, దంపుడు బియ్యం, యంత్ర బహిష్కరణా – ఇలాగ గాంధీ ప్రయోగాలు బహుళంగా సాగాయి. ఐతే, పై ప్రయోగాలన్నీ గాంధీ ఆశించిన దిశలో కాకుండా పూర్తి వ్యతిరేక దిశలో సఫలతను పొందాయి! బ్రహ్మచర్య ప్రయోగం గురువింద గునుపులాంటి దయ్యింది. అంటే – బ్రహ్మచర్య ప్రయోగంలో బ్రహ్మచర్యం ఏకోశానా లేకపోవడం ఓ విశేషం! దాన్నలా వుంచితే మేకపాల ప్రయోగం గురించి ఆలోచిద్దాం! ఇది గోసేవలో భాగమే! ఈ విషయాన్ని నా మిత్రుడు మొదటే తెల్సుకుంటే ఎంత బాగుండేది! మిత్రుడంటే మరెవరో కాదు – శ్రీరామశర్మ! గోసేవకు ఇన్‌ఛార్జి జమునాలాల్ బజాజ్! ఇతడు మొదట గోసేవలో మేకసేవనూ కలుపుదామన్నాడు. అప్పుడు శ్రీరామశర్మ వ్యతిరేకించాడు. ఐతే, తరువాత ఈ 'కలపడం'లోని పరమార్థాన్ని అర్థం చేసుకున్నవాడై 'గోసేవలో మేక సేవను కలపడానికి' శర్మ అంగీకరించాడనుకోండి! ఇక్కడ మరో విషయాన్నీ తమకు మనవి చేసుకోవల్సి వుంది. శ్రీరామశర్మ సొంతంగా కూడా ఒకటి రెండు ప్రయోగాల్ని చేశాడు. వందల సంఖ్యలో పందుల్నీ, లేళ్లనూ చంపించాడు. కానీ, ఏం ప్రయోజనం? బహురుచికరమైన పంది మాంసపు, లేడి మాంసపు చిరుతునకనైనా పంట నొక్కలేదు అతడు అనగా రుచి చూడలేదు శర్మగారు! దీన్నే అంగట్లో అన్నీవున్నై అల్లుడినోట్లో శనుంది అంటారు! నేను మాత్రం అలాంటి పొరపాటు చేయలేదు. ఓ రోజున మనుస్మృతిలో చదివాను పందిమాంసంతో పిండ ప్రదానం గావించితే పితరులు సంవత్సరాల తరబడి తృప్తులైవుంటారని! ఆనాడే 'పిత్రురుణ విముక్తుణ్ణి' కావాలని భీషణ

## (ఘ) ద్వంద్వవాద (వైజ్ఞానిక) భౌతికవాదం (గతితర్కం)

భౌతికవాదాలలో అనేక బేధాలున్నాయి. ప్రత్యేకించి భౌతికవాద చారిత్రక ప్రవాహంలో – వాటిలో ప్రాచీన భౌతకవాదం ఒకటి. చార్వాకుడిని దాని సమర్ధకుడిగా చెప్తారు. అతడు ప్రత్యక్ష ప్రమాణాన్ని మాత్రమే అంగీకరిస్తాడని చెప్తుంటారు. చార్వాకుడు మానవుడి మేధో శక్తి ఉపయోగాన్ని సరియైనదిగా అంగీకరించడు. ఇంతటి పసి పిల్లవాడి ఆలోచనలు కలిగి ఉన్న దార్శనికుడిగా చార్వాకుడిని మనము అనుకోలేము. కానీ అతడు ప్రత్యక్ష ప్రమాణాన్ని గట్టిగా సమర్ధించటానికి, బలపరచటానికి, ఇంద్రియాల ద్వారా లభించిన జ్ఞానమే పరమార్ధమైనదిగా భావించటం ఒక కారణం కావచ్చు. రెండవది – కల్పనల ద్వారా అనుమాన, ఉపమాన, శబ్దము – వలన ఏ జ్ఞానాన్నయితే పొందుతామో, ఆ జ్ఞానము ప్రత్యక్ష ప్రమాణము యొక్క సహకారం లభించినంత వరకే ప్రామాణికమైనది. ప్రత్యక్షమైనది, సర్వశ్రేష్టమయిన ప్రమాణము. మిగిలినవన్నీ దాని దాసులు. చార్వాకుడి కాలంలో 'కీ' ఇవ్వడం ద్వారా నడిచే గడియారాలు, ఆవిరి ద్వారా నడిచే యంత్రాలు లేవు. ఆ తర్వాత యంత్రాలు వాడుకలోకి వచ్చాక ఏ భౌతికవాదమైతే ప్రచారంలోకి వచ్చిందో, దాన్ని యాంత్రిక భౌతికవాద మంటాము.

### 1.యాంత్రిక భౌతికవాదము

ప్రాచీన భౌతికవాదంలో 'ప్రశ్న'ను వేస్తే సారాయిలోని మత్తులాగా భౌతికతత్వం, (పదార్ధము) నుండే చైతన్యము ఉత్పత్తి అయ్యిందన్న విషయం చర్చకు వచ్చింది. కానీ 'కీ' సహాయంతో సంవత్సరాల తరబడి నడిచే గడియారాలు తయారు అయినప్పుడు, వీటిని తీసుకుని రెండురకాల దార్శనిక భావాలు కలిగాయి. వాటిల్లో దె – కార్త్ దార్శనికంలాంటి ఈశ్వర విశ్వాసాల సమూహం ఒకటి – ఈ విశ్వాన్ని పెద్ద గడియారం గానూ, ఈశ్వరుడిని దానికి 'కీ' ఇచ్చే వాడిగానూ ఈ దార్శనికులు భావించేవారు. అంతేకాకుండా ఈ యాంత్రిక ఈశ్వరవాదంలో ఈశ్వరుడు ఈ విశ్వాన్ని ప్రళయం వరకూ ఉండేట్టు 'కీ' ఇచ్చేసి విశ్రాంతిగా పడుకున్నట్టుగా చెప్పటం జరిగింది. కనుక వాళ్ళు చెప్పుతున్నది ఏమిటంటే మధ్యలో జరిగే విషయాలన్నీ ప్రకృతి నియమాలతో జరుగుతుంటాయి అని. రెండవ భావన యాంత్రిక భౌతికవాదులది – ఈ గడియారాన్ని, గడియారాన్ని బాగు చేసేవాడిని అన్నింటినీ రెండవభావన భౌతికమైనవిగా అంగీకరిస్తూ వీళ్ళు ఏ ఈశ్వరుడికి ఈ సృష్టి మొదలుకు 'కీ' ఇచ్చి తర్వాత ప్రళయం రాగానే నాశనం చేయవలసిన అవసరం లేదని చెప్తుంటారు. 17, 18వ శతాబ్ధాలలో రకరకాల యంత్రాల ఆవిష్కరణలు జరిగాక, వాటి ప్రభావం భౌతికవాదం

మీద పడటం సహజమైంది, తప్పనిసరి కూడా. యాంత్రిక భౌతికవాదుల దృష్టిలో మనస్సు, భౌతికత (పదార్థము) రెండూ ఒకటే. అంటే ప్రకృతి నుండే మనస్సు వికసించిందన్న అర్థంతో కాదు. ప్రకృతి, మనస్సు రెండూ అభిన్నమైనవి. గుణాత్మక పరివర్తనతో విచ్ఛేదయుక్త ప్రవాహం ద్వారా పూర్తిగా కొత్తగా ఉత్పత్తి అయ్యే వస్తువుకు కానీ, ఘటనకు కానీ వాళ్ళు ప్రాముఖ్యాన్ని ఇచ్చేవారు కాదు. గడియారము ఏవిధంగానయితే దాని భాగాల కలయిక వలన ఏర్పడిందో అలాగే మనస్సు కూడా దానిని తయారుచేసే భౌతిక తత్వాల యొక్క కలయిక అని భావించేవారు. 18వ శతాబ్దపు యాంత్రిక భౌతికవాదం గురించి ఏంగెల్స్ ఇలా రాశాడు[1]–

"గత శతాబ్దపు భౌతికవాదం అత్యంతగా యాంత్రికమైనది. ఎందుకంటే అప్పటికి ఇటు భౌతికశాస్త్రమూ, అటు గురుత్వాకర్షణ సంబంధమైన యంత్రశాస్త్రము ఒక అభిప్రాయానికి వచ్చాయి. దె–కార్త్ పశువును కూడా ఒక యంత్రంలాగా భావించినట్లే 18వ శతాబ్దపు భౌతికవాదులు మనిషిని ఒక యంత్రంలాగా భావించేవారు. రసాయన, జీవసంబంధ స్వభావ (ఏ ఏ ఘటనలలో ఇది నిజమో – యంత్ర శాస్త్ర నియమాలు కూడా అక్కడ పనిచేస్తాయి. కానీ ఇంతకంటే ఉన్నతమైన నియమాల ద్వారా ఈ అభిప్రాయాలు కూడా తోసివేయబడతాయి.) ఘటనలలో ఈ విధంగా కేవలం యంత్ర శాస్త్ర ప్రమాణాల ప్రయోగం లేకపోవటమనేది గతకాలపు ఫ్రెంచి భౌతికవాదుల ఆలోచనా విధానంలో ఉన్న ముఖ్యమైన లోపం. ఈ లోపాన్ని అంగీకరించటం వాళ్ళకు ఆనాడు తప్పనిసరి అయినది కూడా.

"ఆనాటి భౌతికవాదులలో ఉన్న ముఖ్యమైన మరొక లోపం ఏమిటంటే ఈ విశ్వపరిణామాన్ని విచ్ఛిన్న ఘటనా ప్రవాహంగానూ, చారిత్రక ఘటనా ప్రవాహ రూపంలో వికాసం చెందే భౌతికతత్వంగానూ భావించలేకపోయారు. వీళ్ళు ప్రకృతి నిరంతరం చలనములో ఉన్నదని భావించేవారు. కానీ ఆనాటి వాళ్ళ అభిప్రాయం ప్రకారం ఈ చలనము అనేది అనాది నుండి ఒక పరిధిలో జరుగుతున్నది. కనుక ఆ పరిధిని దాటిపోదు. మరలా మరలా దానికి సంబంధించిన ఫలితాల్నే ప్రకటిస్తూ ఉంటుంది."[2]

ఫ్రాన్సు భౌతికవాది అయిన దలబాష్ (1723–89 క్రీ.శ) ఇలా రాశాడు[3] – "మొదట చెప్పిన కల్పనలను ఎవరైనా అంగీకరించకపోయినా – అంటే ఎవరైనా ప్రకృతి

---

1.Ludwing Feuerbach, (Moscow, 1946) P. 30-31.

2. దె–కార్త్ కేవలం మానవులలో, దేవదూతతో మాత్రమే జీవాత్మ ఉంటుందని అంగీకరిస్తాడు. మిగతా ప్రాణికోటి అతని దృష్టిలో జీనంగిత యంత్రం.

1.DHolbach

# 3. ప్రతిషేధ ప్రతిషేధం

ద్వంద్వవాద ధ్వంసరచనా కార్యపు మూడవ మెట్టు ప్రతిషేధ ప్రతిషేధం. వినష్ట (నాశనము) – విలీన వస్తువు (ఘటనా – ప్రవాహం) యొక్క వారసత్వాన్ని లేదా స్థానాపనాన్ని (ఒకరి స్థానంలో తాత్కాలికంగా పనిచేయటం) ప్రతిషేధం, నిషేధము అంటాము. ప్రతిషేధం అన్నపదం కఠోరమైనదిగా అనిపించినప్పటికీ దాని ప్రాముఖ్యత చాలా గొప్పది. విశ్వపు ప్రతి ఒక్క అభివృద్ధికి, వికాసానికి ప్రతిషేధం తప్పనిసరి అవసరం. అంటే దీనినిబట్టి మనకు ప్రతిషేధం ఎంత ప్రాముఖ్యత గలదో అర్థమవుతుంది. ఒక తరం తన మొదటి తరాన్ని అధిగమిస్తుంది. మరలా ఈ కొత్త తరాన్ని రాబోయే తరం అధిగమిస్తుంది. వైజ్ఞానిక భౌతికవాదాన్నే చూడండి–

పూర్వ భౌతికవాదం

↓

యాంత్రిక భౌతికవాదం

↓

వైజ్ఞానిక భౌతికవాదం

17, 18వ శతాబ్దంలో పూర్వ భౌతికవాదాన్ని యాంత్రిక భౌతికవాదం ప్రతిషేధించింది. యాంత్రిక భౌతికవాదాన్ని వైజ్ఞానిక భౌతికవాదం ప్రతిషేధించింది. అన్నట్టు వైజ్ఞానిక భౌతికవాదం ప్రతిషేధ ప్రతిషేధం.

ఇంకా,

వేరు వేరుగా వ్యక్తిగత సంపద–

పెట్టుబడిదారీ వ్యక్తిగత సంపద –

సామ్యవాద సామూహిక సంపద –

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vaignanika+Bhoutikavadam**

* * *